క్లుప్తంగా

బూత్ కమిటీలతోనే పార్టీ పటిష్టత

భద్రాచలం: గ్రామస్థాయిలో ఏర్పాటు చేసే బూత్ కమిటీ ఏర్పాటు, వాటి పనితీరుతోనే ప్రాథమిక స్థాయిలో పార్టీ బలోపేతంగా ఉంటుందని భద్రాచలం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరేళ్ల నరేష్ అధ్యక్షతన మండల పోలింగ్ బూత్ మెంబర్స్‌తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడారు. అనంతరం టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. 39 పోలింగ్ బూత్‌లు, బూత్‌కి 4గురి చొప్పున, కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లుగా 156 మందిని నియమించినట్లు తెలిపారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి రంగారావు, అడబాల వెంకటేశ్వర రావు, బంధం శ్రీనివాస్ గౌడ్, బలుసు నాగ సతీష్, బత్తుల తిరుపతయ్య, గండేపల్లి హనుమంతరావు, సరేళ్ళ వెంకటేష్, తరుణ్ మిత్ర, రాము, సుధీర్, ప్రదీప్, ఎండి.ఆరిఫ్, బాబాజీ, ఖాజావలి, రాజేశ్వరి, సరిత పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

ములకలపల్లి: సీతారాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సున్నం సుశీల గురువారం మరోమారు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈజీపీ పరిధిలోని భూవివాదమై సుశీలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. భూవివాదం, అధికార దుర్వినియోగం తదితర అంశాలపై ఉన్నతాధికారులు సుశీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కాగా సుశీల ఇచ్చిన సంజాయిషీ సంతృప్తికరంగా లేకపోవడంతో ఆమెను పదవి నుంచి తొలగిస్తూ, డిశంబర్ తొలివారంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులపై 30 రోజుల్లో గ్రామపంచాయతీ ట్రిబ్యునల్‌లో అప్పీల్ చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో సుశీల హైకోర్టును ఆశ్రయించగా అనుకూలంగా ఆదేశాలు వచ్చాయి. దీంతో సుశీలను పునర్‌నియామకం చేస్తూ.. కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు.

శంకర్ రెడ్డికి సన్మానం

భద్రాచలంఅర్బన్: రోటరీ ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర, గుంటూరు–ప్రకాశం జిల్లాల గవర్నర్‌గా ఎన్నికై అమెరికాలో శిక్షణ పొంది తిరిగి స్వదేశానికి వచ్చిన డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డిని ఐటీసీ అనుబంధ ఒప్పంద కాంట్రాక్టు కార్మిక సంఘం నేతలు జీవన్ రెడ్డి, విరన్న, సోమి రెడ్డి, మోహనరావ్, మహానంద రెడ్డి, శ్రీను, హరి తదితరులు గురువారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. శంకర్ రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలిపారు.

వాసవీ క్లబ్ సమావేశం

భద్రాచలంఅర్బన్: వాసవీ క్లబ్, భద్రాచలం కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదానం సత్రంలో జరిగింది. సమావేశంలో వాసవీ క్లబ్ భద్రాచలం 2023వ సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నాళ్ల సాయిచంద్, కోశాధికారిగా శ్రీరామ్ సునిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో అంతర్జాతీయ వాసవి క్లబ్స్ సమన్వయకర్త, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి, క్లబ్ మాజీ అధ్యక్షుడు కంభంపాటి సురేష్ కుమార్, జిల్లా మాజీ గవర్నర్లు చింతల వినోద్ కుమార్, చారుగుళ్ల వెంకట నాగభూషణం, మాజీ అధ్యక్షులు చారుగుండ్ల రామక్రిష్ణ, పసుమర్తి సత్య నారాయణ, బండారు కృష్ణయ్య, సీనియర్ సభ్యులు తునుగుంట్ల లీలా క్రిష్ణ పాల్గొన్నారు.

'మహిళలపై పెరిగిన దాడులు'

బూర్గంపాడు: మోదీ ప్రభుత్వ పాలనలోనే దేశంలో మహిళలపై లైంగిక, భౌతికదాడులు పెరిగాయని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి ఆరోపించారు. గురువారం మణుగూరు క్రాస్‌రోడ్‌లో పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 28న మహబూబాబాద్‌లో జరగనున్న మహాసభలను జయప్రద చేయాలని కోరారు. సున్నం భూలక్ష్మి, పొడిమి రాధ, కొమరం భద్రమ్మ, కురసం సుజాత, అనంతలక్ష్మి, పర్సిక రమణ, అలివేలు, మునెమ్మ, సుక్కమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయితీ పరిధి ఉడతానేనిన గర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెస్పీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ ఉసికెల కొండయ్య డిమాండ్ చేశారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీకాలనీవాసుల సమస్యలను ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నేటికి కాలనీలో సరైన విద్యుత్, రోడ్డు, తాగునీటి సౌకర్యాలు లేవని, మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేసి ఏళ్లు గడుస్తున్నా.. నీరు మాత్రం సరఫరా కావడం లేదని అన్నారు. దీనిపై అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మరోమారు ముంగిటకు 'కంటి వెలుగు'

ప్రజల్లో దృష్టి లోపాన్ని నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం అన్ని నియోజకవర్గాల్లో గురువారం ప్రారంభమైంది. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు అతిథులుగా హాజరై రిబ్బన్ కట్‌చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాల్లో ఉచితంగా కళ్ల పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ల అద్దాలు, మందులు అందజేస్తారని, శస్త్ర చికిత్సలు చేయిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మణుగూరురూరల్: కళ్లజోడు అందజేస్తున్న విప్ రేగా కాంతారావు


దమ్మపేట: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


భద్రాచలం: కంటి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య


కరకగూడెం: సర్పంచ్‌కు కళ్లజోడు అందజేస్తున్న ఎంపీపీ


ములకలపల్లి: కళ్లజోళ్లను అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు


దుమ్ముగూడెం: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేసు లక్ష్మి


చర్ల: పెద్దిపల్లిలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ గీదా కోదండరామయ్య


అన్నపురెడ్డిపల్లి: ప్రజాప్రతినిధులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు


అశ్వాపురం: కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుజాత


గుండాల: కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఆళ్లపల్లి ఎంపీపీ మంజు భార్గవి

'కడియాల బుడ్డి'పై కల్వర్టు నిర్మాణం


వాగుపై నిర్మిస్తున్న కల్వర్టు

అశ్వాపురం: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీలోని గరిడ్డు గ్రామం వద్ద మొండికుంట–భద్రాచలం రహదారి వెంబడి కడియాల బుడ్డి వాగుపై కల్వర్టు నిర్మాణం చేపడుతున్నారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి వరదలకు కడియాల బుడ్డి వాగు పొంగి మొండికుంట–భద్రాచలం ప్రధాన రహదారిపై రాకపోకలకు ఆటంకం కలిగించేది. రహదారి కోతకు గురి అవుతూ ప్రమాదకరంగా ఉండేది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వాగుపై కల్వర్టు నిర్మించాలని స్థానికులు, వాహనదారులు ఎంతో కాలంగా కోరుతున్నారు. 'ప్రమాదకరంగా రహదారి'అని సాక్షిలో పలుమార్లు కథనం ప్రచురితమైంది. ఎట్టకేలకు కడియాలబుడ్డి వాగుపై కల్వర్టు నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

రామన్నగూడెం వాసుల ఆందోళన

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామస్తులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. గ్రామంలోని దుకాణాదారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ మడకం స్వరూప మాట్లాడుతూ.. గడిచిన నలభై ఏళ్లుగా గిరిజనులకు చెందిన పట్టా భూముల్లో అటవీ శాఖ టేకు ప్లాంటేషన్ వేసిందని, ఈ భూములను గిరిజనులకు అప్పగించకుండా తాత్సారం చేయడం తగదని అన్నారు. అదే విధంగా వెంకమ్మ చెరువు వరద కాలువ కింద గిరిజనులు కోల్పోయిన భూములకు ఏళ్లు గడిచిన నష్టపరిహారం ఇవ్వడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు కాగా, రామన్నగూడెం పంచాయతీకు భవనాన్ని మంజూరు చేయక


రామన్నగూడెంలో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

పోవడంపై ప్రశ్నించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా భవనాలు మంజూరు కాగా, ఈ పథకం కింద గ్రామ పంచాయతీ అన్ని విభాగాల్లో ముందు ఉన్నప్పటికీ అన్యాయం చేశారని వాపోయారు. కాగా, విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ గ్రామస్తుల వద్దకు వెళ్లి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

టోర్నీ విజేత మణి ఎలెవన్ జట్టు



బూర్గంపాడు: గెలుపొందిన జట్టుతో జెడ్పీటీసీ శ్రీలత, నిర్వాహక కమిటీ ప్రతినిధులు

బూర్గంపాడు: బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎనిమిది రోజులుగా జరుగుతున్న యూసుఫ్ ఎలెవన్ క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో బూర్గంపాడు మణి ఎలెవన్ జట్టు విన్నర్‌గా, పాల్వంచ శ్రీరామ్ ఎలెవన్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. నిర్ణీత 20 ఓవర్లలో పాల్వంచ శ్రీరామ్ ఎలెవన్ జట్టు 9 వికెట్లు నష్టానికి 92 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బూర్గంపాడు మణి ఎలెవన్ జట్టు 14.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసి విజయం సాధించింది.బూర్గంపాడు జట్టులోని ప్రేమ్ బ్యాటింగ్‌లో 22 పరుగులు, బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. టోర్నీ ముగింపు సభకు జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత హాజరై విన్నర్, రన్నర్ జట్లకు నగదు బహుమతులను, ట్రోఫీలను అందించారు. కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ గుర్తింపు కార్మికసంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, బొల్లి రామారావు, దేగల రాజుయాదవ్, జక్కం సర్వేశ్వరరావు, బొల్లు రవి, జాన్సన్, సొహైల్ పాషా, సర్వేశ్వరరావు, గొనెల నాని, భజన సతీష్, అబ్దుల్ సలీమ్, సారధి, ప్రసాద్ పాల్గొన్నారు.

మండల స్థాయి టోర్నమెంట్..

అశ్వాపురం: మండల కేంద్రంలో కొమరంభీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. టోర్నమెంట్‌లో విజేతగా ఎస్ఎస్‌కే సత్తిపండు లెవెన్, రన్నరప్‌గా అంబేడ్కర్‌నగర్ జట్లు నిలిచాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని.. రేగా విష్ణుచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజేత జట్టుకు రూ.15 వేలు నగదు బహుమతి, షీల్డ్ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన అంబేడ్కర్ నగర్ జట్టుకు పాయం సర్వేశ్వరరావు రూ.10 వేలు ఎమ్మెల్యే రేగా చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కొమరంభీం యూత్ సభ్యులు, గిరిజన, ఆదివాసీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీని ఆదరించండి

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ఆదరించి సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మణుగూరు డిపో ఆధ్వర్యంలో దమ్మక్కపేట గ్రామ పంచాయతీలో 'ప్రజలకు వద్దకు ఆర్టీసీ'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డీఎం స్వామి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్, ఎంపీటీసీలు, డీపీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు సమావేశం

భద్రాచలంఅర్బన్: విద్యుత్ వినియోగదారుల సమస్యలు, పరిష్కార మార్గాలపై నేడు 20న కొత్తగూడెం క్లబ్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ భద్రాచలం ఏడీఈ ఆపరేషన్ వేణు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ప్రతినిధులతో ముఖాముఖి సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చెక్కుల పంపిణీ

కరకగూడెం: స్థానిక తహసీల్ కార్యాలయంలో సుమారు 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ ఉషా శారద, ఆర్ఐ రాజు, స్థానిక సర్పంచ్ ఊకే రామనాథం, ఎంపీటీసీ శైలజ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

అశ్వారావుపేటరూరల్: ఓ వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటనపై గురువారం అదృశ్యం కేసు నమోదైంయింది. స్థానిక ఎస్సై బి.రాజేశ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలోని వడ్డెర బజారుకు చెందిన ప్రత్యేక అవసరాలు గల (మూగ, చెవుడు) పల్లపు రామాంజనేయులు(30) బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దాంతో కుటుంబీకులు తమ బంధువులు, స్నేహితుల వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీనిపై రామాంజనేయులు తమ్ముడు శ్రీకాంత్ చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దాడి కేసు నమోదు

అశ్వారావుపేటరూరల్: ఓ వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై బి.రాజేశ్ కుమార్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన నల్లబోతుల ప్రసాద్‌తో ఇదే గ్రామానికి చెందిన దాసరి వెంకన్న, కాటం నరేంద్ర అనే వ్యక్తులు వాగ్వాదం పడి దాడి చేశారు. దీనిపై బాధితుడు ప్రసాద్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'గణతంత్ర' ఏర్పాట్లపై సన్నాహక సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా జీఎం వెంకటేశ్వరరెడ్డి

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని ఈనెల 26న భద్రాద్రి స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించడానికి గురువారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేడుకలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్థానిక పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేడియంలో టెంట్లు, కుర్చీలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. సమావేశంలో ఏజీఎం ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, నాగేశ్వరరావు, ఏజీఎం సివిల్ వెంకటేశ్వర్లు, డీజీఎం వర్క్‌షాపు ఎం.నర్సిరెడ్డి, డీజీఎం ఐఈడీ వెంకట్రావ్, డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, అవినాష్‌లు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు..

మణుగూరు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన ఏడుగురు వ్యక్తులకు గురువారం కారుణ్య నియామక పత్రాలు జీఎం వెంకటేశ్వరరెడ్డి అందజేశారు. వారిలో ఒక మహిళా డిపెండెంట్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి వంటి గొప్ప సంస్థలో ఉద్యోగం దొరకడం గొప్ప అదృష్టం అన్నారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకుడు వీరభద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ ఠాకూర్‌లు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి

అశ్వాపురం: అణుశక్తి విభాగంలో ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారానికి 1977 నుంచి అణుశక్తి ఉద్యోగుల జాతీయ సమాఖ్య పోరాడుతోందని మణుగూరు భారజల కర్మాగారం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాడ్య కేశవరావు, అణుశక్తి ఉద్యోగుల జాతీయ సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు గడ్డం రమేష్‌లు అన్నారు. అణుశక్తి ఉద్యోగుల జాతీయ సమాఖ్య 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని గౌతమీనగర్ కాలనీలోని ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. సమాఖ్య జెండాను కేశవరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేశవ రావు, రమేష్ మాట్లాడారు.

ఉద్యోగుల హక్కులను కాపాడుతూ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ సమాఖ్యతో కలిసి ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సీతారాములు, నాయకులు రాజేందర్, కీర్తి శ్రీనివాస్, బాల, సూపర్ వైజరీ స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రాజు, నాయకులు రాజేషం, వేణుగోపాల్, పోతురాజు శ్రీనివాసరావు, రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వేమన నీతి ఆచరణీయం


వేమన చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నరసింహారెడ్డి, సంఘ సభ్యులు

భద్రాచలం: ప్రముఖ కవి వేమన పద్యాల ద్వారా చెప్పిన నీతి, నియమాలు నేటి ప్రజల జీవితాల్లో ఆచరణీయానికి అఖిల భారత రెడ్ల సమాఖ్య (శ్రీశైలం) చైర్‌పర్సన్ పిండి నరసింహారెడ్డి అన్నారు. గురువారం వేమన జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని రాఘవ నిలయం(రెడ్ల సత్రం)లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారెడ్డి తొలుత జ్యోతి ప్రజల్వన చేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాజు, రెడ్డి వంశానికి చెందిన వేమన.. యోగిగా మారిన తీరును వివరించారు. యోగిగా, తత్వవేత్తగా సులభ రీతిలో ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన భాషలో పద్య శతక రచన చేసి మెప్పించారని తెలిపారు. వేమన గొప్పతనాన్ని గుర్తించిన ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి.. అధికార ఉత్సవంగా ప్రకటించి జరుపుతున్నారని తెలిపారు. గుణపాటి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు గోపాల్ రెడ్డి, మాజీ కన్వీనర్ రాజా రెడ్డి , కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి , డాక్టర్ అజిత్‌రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కొల్లు వెంకటరెడ్డి, సానికొమ్ము శంకర్ రెడ్డి, రంగారెడ్డి, రామకృష్ణా రెడ్డి, మధువన్‌రెడ్డి , రాఘవ నిలయం మేనేజర్ శేఖర్ రెడ్డి, సిబ్బంది యాదిరెడ్డి, సాయి రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరురూరల్: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరైన ఇద్దరు లబ్ధిదారులకు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గురువారం ఆయా చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని కోటకట్ట ఏరియా హరిజనవాడకు చెందిన బి.నరసింహరావుకు రూ.36వేలు, బాపనకుంటకు చెందిన వి.నాగలక్ష్మికి రూ.17,500ల చొప్పున సీఎం ఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా వాటిని ఎమ్మెల్యే రేగా కాంతారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పినపాక నియోజకవర్గంలోని ఎంతోమంది నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అడపా అప్పారావు, వైద్యాధికారి శివకుమార్, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ...

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్, పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రగతిని వివరిస్తూ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా మాట్లాడుతూ.. సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మొండికుంట గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తోందని, పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, వైస్ ఎంపీపీ వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ గజ్జల లక్ష్మారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ పగడాల వెంకటరెడ్డి, నాయకులు కళ్లెం ఇంద్రారెడ్డి, జావిద్, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఎన్నా అశోక్, ఊసా అనిల్, పెద్దిరెడ్డి, తూము రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

అధ్వానంగా రహదారి



మండల పరిధిలోని నెల్లిపాకబంజర గ్రామంలో మొండికుంట-భద్రాచలం ప్రధాన రహదారి హైస్కూల్ వద్ద అధ్వానంగా తయారైంది. గత జూలై నెలలో వచ్చిన గోదావరి వరదలకు రహదారి కోతకు గురైంది. ప్రధాన రహదారి కావడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా మట్టి పోశారు. అయినప్పటికీ మట్టి రహదారి గుంతలమయమై స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – అశ్వాపురం

ప్రశ్నించాల్సిన అధికారి: రాంబాబు, ఆర్అండ్‌బీ ఏఈ, అశ్వాపురం
ఫోన్ నంబర్: 9441435367